130078901

యతోవా ఇమాని భూతాని జాయంతే. సమస్త సృష్టి, సమస్త పోషణ సమస్త లయము ఒకే స్థానము. జగత్తు సృష్టి స్థితి లయములకు ఒకే విష్ణుత్వము ఆధారము. సాలెపురుగు తన నుండియే దారమును ఆవిర్భవింప చేసుకొని ఆధారము చేత తాను ఒక గృహమును నిర్మించుకొని తిరిగి ఆధారమునే తనయందు లీనము గావించుకున్నట్లు మానవుడు తన సంకల్పములను తన నుండి ఆవిర్భవింప చేసుకొని తన సంకల్పములను క్రియారూపములో నుంచి తాను జీవించి తుదు పరి ఆ యొక్క సంకల్పములను తనయందే లీనము గావించుకొను చున్నాడు. తన యొక్క సృష్టికి తనయొక్క జీవితమునకు తన యొక్క అంతిమమునకు కేవలము సంకల్పమే మూలకారణములు.

ఇక్కడ M.B.A అని ఒక course ను ప్రారంభించాము. M.B.A అనే పదమునకు అర్థము కేవలము Master of Business Administration అని. Master of Business Administration అంటే మరి ఈ పదము నందే దని యొక్క అంతర్భావము, అంతరార్థము లీనమై వుంటున్నదని చక్కగా గుర్తించాలి. మొదటి పదము Master దేనికి Business Administration. ఈ Business Administration అంటే ఏమిటి? ప్రపంచములో ప్రతి మానవుడు జన్మించినది మొదలు అంత్యము వరకు తాను చేయునది అంతయూ బిజినెస్సే. అనగా ఏమిటి వ్యాపారము అని తెలిసినల్. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారమునకే వ్యాపారము అంటున్నారు. దీని వల్ల మనకు కొన్ని సుఖములు, ఆదాయములు కొన్ని విధములైన అనుకూలములు సంభవించాలని. కేవలము కొన్ని పదార్థముల యొక్క వ్యాపారము కాదు. నిత్య జీవితములో క్షణక్షణమునకు మనము ఒక వ్యాపారము గానే జీవిస్తున్నాము. Administration అంటే యేమిటి? అనగా దీనిని ఒక బాధ్యతాయుతమైన భద్రత అని అర్థము. Rights and Responsibility. ఈ తత్వము లోపల మనము Master కావాలి. మనము ఈ నాడు Master అని పెట్టుకొని servent గానో slave గానో మనము ఈ విద్యను అభ్యసిస్తున్నాము. ప్రతి మానవుడు కూడను Master కావాలి. Master అంటే ఏమిటి? ఈ Master కావాలంటే యేమి అర్హతలు వుండాలి? Master అనగా Manager అని. యజమాని అని. ఒకనాథుడు అని. మేనేజరు కావాలి. Manager అనే పదమునకు spelling వుంటుందాది MANAGER. ఏడు అక్షరములు. సప్తస్వరములు. ఇవే సప్త శబ్దములు. సప్త సముద్రములు. సప్త ఋషులు. ఈ ఏడింటిని మనము చక్కగా అర్థము గావించుకుంటే మనము కేవలము ఒక factory కి మాత్రమే

130078902

మేనేజరు కాకుండా universal manager గా కావచ్చు.

మొదటిది M. దీనియొక్క అర్థము ఏమిటనగా Mind of man. Man అంటే యేమిటి? Man అంటే మైండ్. మైండ్ అంటే ఏమిటి? mind అంటే Man. Mind of man అని ఎందుకు చెప్పాలి. అయితే యొక్క man కు animal ను mind వుండవచ్చును. evil mind వుండవచ్చును. Devil mind వుండవచ్చును. కనుక మేనేజరుకు వుండవలసినది యేమంటే Man mind వుండాలి. మనిషికి సంబంధించిన మనస్సు వుండాలి. మనస్సనగా సంకల్పముల యొక్క చేరిక. సంకల్పముల ఫలితమే చర్యలు. ఈ చర్యల పరిణామమే మన నిత్య జీవితములో అనుభవించే సుఖ దుఃఖములు, మన నిత్య జీవితములో అనుభవించే సుఖదుఃఖములకు మూలకారణము మన చర్యలే. ఈ చర్యలకు కారణము సంకల్పములే. కనుక సంకల్పములు మంచిగా వుండినప్పుడే చర్యలు మంచిగా వుంటాయి. చర్యలు మంచిగా వుండినప్పుడే సుఖము మనకు లభ్యమవుతుంది. కనుక మానవుడు ఏ చర్యలను, ఏ సంకల్పములను develop చేసుకోవాలనే విచారణను మొట్టమొదట విచారణ చేసుకోవాలి. నేను మానవుడను నేను animal కాదు. కనుక నాకు మానవునికి వుండవలసిన సంకల్పముల యొక్క చేరిక యెట్టిది అని మొట్టమొదట నిర్ణయము చేసుకోవాలి. కనుక మానవునికి వుండవలసినది మానవతా సుగుణమే. సత్యము ప్రేమ, సహనము, త్యాగము, సానుభూతి యిలాంటి సుగుణములతో కూడా మానవుని యొక్క చర్యలు ఎల్లా వుండాలంటే thoughts, words, action మూడింటి యొక్క ఏకత్వము వుంటుండాలి. ఇట్టి సుగుణములు, యిట్టి action వుండినప్పుడే మానవుడని తెలుపుకోటానికి అర్హత వుంటుంది. Manager లోపల మొట్టమొదటి అక్షరము M అదే Mind of Man మనం develop చేసుకోవాలి.

ఇంక రెండవది A. Awareness of Atma. అని దీనికి అర్థము. Awareness ఆత్మ. ఆత్మ awareness. అయితే దీనిని awareness of atma అని ఎందుకు చెప్పాలి. ఈ awareness లోపల అనేక స్థాయిలు వుంటున్నాయి. What is snake అన్నప్పుడు అది పూర్తి awareness గా అది snake అని చెప్పినట్లవుతుంది. snake or rope అనుకుంటే doubt వున్నట్లవుతుంది. Rope or snake అనుకున్నప్పుడు యిదీ పూర్తి awareness కాదు. పరిపూర్ణమైన ఎరుక awareness. దీని పరిపూర్ణముగా మీరు చూచినప్పుడు యిది ఒక hand kerchief అంటారు మీరు. అనింతా దాని యిది యేమిటంటే (మూసివుంచి) మీరు యేమి చెప్పగలరు. ఇది ఒక piece of cloth అంటారు. కనుక యిది awareness కాదు. కొంచెం తెలుసుకున్నట్లు. అంతా యింతా తెలుసుకుంటే అది awareness అనే పదమునకు సరైన అర్థము కాదు. అన్నింటి యందు పరిపూర్ణముగా అర్థము చేసుకుని గుర్తించుటయే awareness అనే పద

130078903

మునకు సరైన అర్థము. కనుక awareness of Atma అంటే ఆత్మతత్త్వము పరిపూర్ణముగా గుర్తించుకోవాలి.

ఆత్మ అంటే ఏమిటి? ఇప్పుడు ఆకాశము నుండి వాయువు. ఈ గాలి నుండి అగ్ని - అగ్ని నుండి జలము - జలము నుండి భూమి. ఐతే యీ ఆకాశమునకు యేదో ఒక ఆధారము వుంటుండాలి. అదే ఆత్మ. ఆత్మను ఆధారము చేసుకొని యీ పంచభూతములు ఒక ప్రపంచ రీతిగా రూపొందుతూ వచ్చాయి. కనుక యీ ప్రపంచమంతయు పంచభూతాత్మక స్వరూపమే. పంచభూతములు లేని ప్రదేశము లేదు. కనుక ఆత్మ లేని స్థానము లేదు. ఐతే ఒక్కొక్క దానికి జననమునకు కారణం ఏమిటి? ఇక్కడ ఆకాశము. ఆకాశము అంటే ఏమిటి? ఆకాశమంటే మనము పైకి చూస్తాము ఆకాశము యొక్క గుణమును మనము విచారము చెయ్యాలి. ఆకాశము యొక్క గుణము శబ్దము. ఎక్కడ వుంది ఆకాశము (చిటిక వేసి) ఇందులో ఇక్కడ కూడా ఆకాశము వుంది. ఇది శబ్దము. ఈ శబ్దము ఎట్లా వచ్చింది. కేవలము కదలిక చేత శబ్దము వచ్చింది. ఇట్ల పెట్టినంటే యేమైనా శబ్దము వచ్చిందా. ఇలా కదిలించినప్పుడే శబ్దము వచ్చింది. కదలిక చేత శబ్దము యేర్పడింది. ఎక్కడ కదలికనో అక్కడ కంపము. ఆ కదలిక చేత వచ్చే శబ్దము లో గాలి వుద్భవిస్తుంది. ఇప్పుడు చూడండి. ఆ fan లోపల మూడు బ్లేడులు చక్కగా తిరుగుతున్నాయి. ఆ తిరగటమనే కదలిక చేత గాలి వస్తున్నది. కదలిక లేకపోతే గాలి లేదు. కదలిక యేర్పడినప్పుడు గాలి ప్రారంభమైంది. ఈ గాలి లేక అగ్ని అభివృద్ధికి రాదు. అగ్ని ఒక చోట పెట్టినప్పుడు అది ఆరిపోతుంది. దానికి గాలి పోకినప్పుడు అది మరింత ప్రజ్వరిల్లుతుంది. అగ్ని అభివృద్ధికి గాలి సహాయము. కనుక అగ్ని నుండి జలము ప్రారంభమవుతుంది. ఒక చిన్న ఉదాహరణము 103°, 104° temp వచ్చింది అది తిరిగి normal కి వస్తుంటే మన శరీరములో కొంత నీరు ఆవిర్భవిస్తుంది. అది మనకు అనుభవము. social work కి వెడుతున్నాము. social work కి పోయినప్పుడు ఎండ బాగా కాస్తుంది. మనము కష్టపడి పని చేస్తున్నాము. వేడి పని కదలిక యీ రెండింటి ద్వారా మనలో నుండి sweat పుడుతూ వుంటుంది. ఈ sweat పుట్టటానికి కారణము యేమిటి? వేడి కారణము. అగ్ని నుండి జలము వచ్చింది. ఈ జలము ఘనీభూతమైనప్పుడు భూమిగా మారిపోతున్నది. కనుక భూమికి మూలకారణము జలము. జలమునకు మూలకారణము అగ్ని. ఈ అగ్నికి కారణము వాయువు. వాయువుకు కారణము ఆకాశము. ఆకాశమునకు కారణము ఆత్మ. పంచభూతములను నారములని పిలుస్తారు. నార అనగా ఆత్మ అని అర్థము. ప్రతి ఒక్కరి యందు ఆత్మ వున్నది కాబట్టి వారిని నరుడు అని పిలుస్తూ వచ్చారు. నరః నాశనము కానిది. రః నాశనము న నాశనము కానిది. నాశనము కానటువంటి వాడు నరుడు. ధరించిన దేహము క్షీణించిపోతున్నది గాని తాను క్షీణించటం లేదు. ఇది కేవలము ఒక ఉపాధి. ఈ టంబ్లరులో నీరు వుంటున్నది. దీనిని బయట

130078904

పెట్టినప్పుడు దీనిలో ఆకాశము కనుపిస్తున్నాది. కానీ యీ నీరు మురుత్రాగినప్పుడు ఆ reflection దీనిలో లేదు. sky లేదా sky వుంది. కనుపించే జలము లేకపోవటం చేత sky మనకు గోచరించటం లేదు. అదే రీతిగా దేహము వుండినంత వరకు ఆత్మ వుంది. దేహము పోయిన తరువాత కూడను ఆత్మ వుంది. కానీ కనుపించటం లేదు. కనుక ధరించిన దేహము క్షీణిస్తుందిగాని దీనిని ధరించిన ఆత్మ మాత్రము క్షీణించదు. కనుకనే నరకి అని అతనికి పేరు. కనుక సర్వత్ర వున్నది ఆత్మ అని గుర్తించటమే awareness of atma అని.

ఇంక మూడవది N. N అనే దానికి nature of Nation అని. దీనిని nature of nation అని ఎందుకనాలి. ఇక్కడ చక్కగా మీరు యోచించాలి. భారతదేశము ఒక Nation. అమెరికా ఒక Nation. రష్యా ఒక Nation. ఇంగ్లాండ్ ఒక nation. ఆ Nation కు సంబంధించిన nature అంతా వుంటుంది. అమెరికన్ nature. రష్యన్ nature అన్నట్లుగా Indian nature కావాలి. nature అంటే దేశమందే వుండకూడదు. బిజినెస్ దేశంల్లో పోయే వారికి మొట్టమొదట Indian nature కావాలి. కనుక nature అనేది nation కు సన్నిహిత సంబంధ బాంధవ్యమైనప్పటికిని యీ nation కు మన nature సమన్వయము కావాలి. మనము భారతదేశమందు పుట్టాము. కనుక మనదేశమునకు తగిన nature మనం develop చేసుకోవాలి. ఈ nation కు యేది nature. మన భారతీయులంతా సత్యవాక్పరిపాలకులు. ధర్మాచరణా పరులు. నీతినిజాయతిలతో జీవించేవారు. కనుక మన భారతదేశమునకు తగిన nature మనము develop చేసుకోవాలి. ఈ యొక్క nature ఎక్కడనుండి మనము తీసుకోవాలి. మొదటిది M. రెండవది A. మూడవది N. ఈ మూడు చేరితే MAN అవుంది. మొదటిది Mind. of Man, awareness of Atma, Nature of Nation ఇది భూమి తత్వం. మనసు, ఆత్మ, దేహము యీ మూడింటి యేకత్వమే Man మనిషి యొక్క తత్వము.

ఇంక నాల్గవది A. Aspect of environment. environment అంటే యేమిటి? వాతావరణము. ఈ వాతావరణము అనేక రకములుగా వుంటుంది. కేవలం మనిషి యొక్క వాతావరణమే కాదు. ఈ మనిషి యొక్క వాతావరణములో పొలిటికల్ వాతావరణం వుండవచ్చును. Spiritual వాతావరణము వుండవచ్చును. గాలి వాతావరణము వుండవచ్చు. అనగా యీ పంచభూత వాతావరణము వుండవచ్చు. ఇతే మనకు కావలసిన వాతావరణం యేమిటి? ఇది ఆ బిజినెస్ కు ఆ పరిస్థితికి తగిన వాతావరణం కావాలి. ఒక చిన్న ఉదాహరణము. ఇప్పుడు బట్టల మిల్లులన్నీ కోయంబత్తూరులో పెట్టారు. కాటన్ మిల్సు అంతా వుంటున్నాయి. ఈ కాటన్ మిల్సుకు ఎట్టి వాతావరణం కావాలి. dry వాతావరణం వుంటే యిదంతా పాడైపోతుంది. కనుక దీనికి wet వాతావరణము

వుండాలి. కోయంబత్తూరు లో dry వాతావరణము వుండటంచేత ఆ కోయంబత్తూరు మిల్సులో అంతా ఎయిర్ కూలర్స్ పెట్టుకుంటూ వచ్చారు. Aspect of environment అంటే మనిషికి తగిన వాతావరణము, మానవత్వాన్ని పోషించే వాతావరణము వుండాలి. దీనినే సత్సంగము అన్నారు. మానవత్వాన్ని పోషించే వాతావరణము లేకపోతే మానవుడు పశువుగా మారిపోతాడు లేక దానవుడుగా మారిపోవచ్చు. కనుక మానవత్వాన్ని పెంచే వాతావరణము మనం డెవలప్ చేసుకోవాలి. ఇది కొంతవరకు యీ స్థితిలో విద్యార్థులకు అత్యవసరము.

G అనగా ఏమిటి? ఇక్కడ యీ G అనే తత్వములో గొప్ప విచారము వుంది. ఇక్కడ Guide అని చెప్పవచ్చును. Guidelines of goodness. మంచికి guide చేసేది. Guidelines of goodness అనేది యే విధంగా guide చేస్తుంది. Good అంటే యేమిటి? మంచితనము. ఈ మంచితనమునకు యేవిధమైన guide lines మనం తీసుకోవాలి? మన హృదయస్థానమునుండి వచ్చే పవిత్ర భావములనే మనం guidelines గా తీసుకోవాలి. ఇదే conscience అంటారు. మన conscience ను మనం చక్కగా follow అవాలి. నీ conscience నీకు చక్కని good అందిస్తుంది. ఆ conscience అదే God. అదే ఒక ఆత్మ కనుకనే అట్టి దానినే స్వభావము అని పిలుస్తూ వచ్చారు. స్వ-భావము. స్వ అనగా ఆత్మ. ఆత్మ భావమే స్వభావము. కనుక మన హృదయస్థానమునుండి వచ్చే దానిని is it good or bad, is it right or wrong అని discriminate చేసి దానిని మనం అనుసరిస్తే అదే సరియైన goodness గా రూపొందుతుంది. కనుక Guidelines of goodness అనేదానిలో మన conscience ను మనం follow చేయాలి.

ఇంక ఆరవ అక్షరం E. Enquiry of ethos. Ethos అంటే ఏమిటి? ఇతిహాసమునుండి వచ్చిన దానికి ethos అని పేరు పెట్టారు. ఇతిహాసమనగా యేమిటి? ఆదర్శపురుషుల చరిత్రము. ఆదర్శమంటే యేమిటి? ఈ ఆదర్శమనగా నీతి నిజాయితీలు తప్పకుండా, దానిని అతిక్రమించకుండా స్వార్థరహితమైన జీవితం నడిపిన వ్యక్తులే ఆదర్శపురుషులు. Selfless workers. ఎక్కడ స్వార్థము వుంటుందో అక్కడ నీతి నిజాయితీలు పని చేయవు. దానిని అతిక్రమించటమో, తగ్గించటమో జరుగుతుంది. అనగా స్వార్థరహితమైన వారిని మనము ఆదర్శమూర్తులుగా తీసుకున్నప్పుడు మన జీవితం కూడను ఆదర్శవంతముగా రూపొందుతుంది. ఛత్రపతి శివాజీ. ఇతనికెట్టిలోటు లేదు. ఆర్థికంగా కాని భౌతికంగా కాని, లౌకికముగా కాని, ఆధ్యాత్మికముగా కాని యేలోటు అతనికి లేదు. అన్నీ వుండికూడను సమర్థ రామదాసునెందుకు అతను అనుసరిస్తూ వచ్చాడు. స్వార్థరహితమైన నీతి శీలములు అతిక్రమించకుండా జీవించిన వ్యక్తి యొక్క జీవితమును కొంతవరకు అనుసరించటంచేత వారియందు కూడా ఆ ప్రతిబింబము ఆవిర్భవిస్తుంది.

అది లోకక్షేమంగా రూపొందుతుంది. విశ్వామిత్రుడు కావలసినన్ని అస్త్ర శస్త్ర విద్యలన్నీ సంపూర్ణముగా గ్రహించినవాడు. అతని దగ్గర సమస్త అస్త్రములు వున్నాయి కాని శ్రీరాముని ఆశ్రయించుటములో వున్న అంతరార్థము ఏమిటి? తానొక యజ్ఞం చేస్తుంటే ఆ యజ్ఞమును సంరక్షించుకోలేక పోయాడా? కాదు. కాదు. తన శక్తిని తన యజ్ఞం కొరకు వుపయోగిస్తే అది స్వార్థంగా రూపొందుతుంది. యజ్ఞం లోక కళ్యాణము కోసం. ఈ లోక కళ్యాణం గావించే వాడు ఒక్క దివ్యపురుషుడు. తప్ప అన్యులకు సాధ్యం కాదని గుర్తించి శ్రీరాముని ఆశ్రయిస్తూ వచ్చారు. అంతేకాదు. తమ యొక్క శక్తిని ఆ దివ్యత్వమునకు వుపయోగించినప్పుడే అది సార్థకమవుతాయనే సత్యాన్ని గుర్తించి ఆ అస్త్రములన్నీ అతనికందించే నిమిత్తమై అతనిని ఆశ్రయించాడు. పాండవులు. పాండవులకేమి తక్కువ. ఈ పంచపాండవులలో వున్న శక్తి సామర్థ్యములు మరి యే వ్యక్తులందు లేవు. మొదటి సోదరుడైన ధర్మజుని యందు ధర్మమే తన ఆకారం ధరించింది. రెండవవాడు భీముడు. అతనికి భుజబలము బుద్ధిబలము, గదబలము, గజబలము వుంటున్నాయి. ఇంక మూడవవాడు అర్జునుడు. అర్జునునికి లేని శక్తి లేదు. అర్జునునికి అర్జున ఫల్గుణ, పార్థ, కిరీటి, శ్వేతవాహన, భీభత్స సవ్యసాచి, ధనుంజయ యిన్ని బిరుదులు సాధించి శివధనుస్సును పట్టే అర్హత కూడా సాధించాడు. ఇన్ని శక్తులుండి వారు శ్రీకృష్ణుని ఆశ్రయించుటములో వున్న అంతరార్థం యేమిటి? కృష్ణునిలో స్వార్థం లేదు. చరిత్రలలో, డ్రామాలలో, సినిమాలు చూసిన పిల్లలకు కృష్ణునికి స్వార్థము వున్నట్లు కనుపిస్తుంది. కృష్ణునిలో యేమాత్రం స్వార్థము లేదు. రాజులనంతా జయించుటము ఆ రాజ్యమును మరొకరికి పట్టం కట్టటం తాను కట్టించుకోలేదు. కనుకనే స్వార్థ రహితులై నీతి నిజాయితీలు పురస్కరించుకొని జీవించిన వ్యక్తులే ఆదర్శ మూర్తులని పురాణములలో చెప్పుతూ వచ్చారు. ఈ చరిత్రలన్నీ పవిత్రమైనవి. ఇలాంటి వారి చరిత్రలు మనము చక్కగా అర్థము చేసుకున్నప్పుడే మన జీవితాన్ని సరియైన మార్గములో ప్రవేశపెట్టటానికి వీలవుతుంది.

కనుక MBA క్లాసులో లగొంకి అని పెట్టటానికి యిది ఒక ఆధారం. రాజకీయ నాయకులను, మరొకరిని నాయకులుగా తీసుకుంటే యిది నిజమైన నాయకత్వము కాదు. వీరంతా స్వార్థపరమైన లీడర్స్. నీతి నిజాయితీ రహితమైన లీడర్స్. ఎట్టి వ్యక్తులకైనా అంతో యింతో దోషం వుండవచ్చును. లగొంకి అనగా యితిహాసం నుండి వచ్చిన వారే నిజమైన లీడర్స్.

ఇంక ఏడవది R. Role of Rules. ఈ rules ఎలా వున్నాయి. ఈ రూల్సును మనం అతిక్రమించకుండా దీనిని మార్చకుండా మన యొక్క హృదయ సంబంధమైన conscience కు ఎట్టి అభ్యంతరము కాకుండా, మనకు లాస్ రాకుండా Market value ఏ విధమైన మార్పులు కలగకుండా యిక్కడ యే మాటుందంటే environment లో కొన్ని మార్పులు వస్తుంటాయి. Market లో అనేక మార్పులు

కలుగుతూ వుంటాయి. దీనికేమిటి కారణం.? మెటీరియల్ లో క్వాలిటీ మారినప్పుడే మార్కెట్ లో వేల్యూ మారిపోతుంది. ఒక చిన్న ఉదాహరణ. ఇక్కడ environment లో కూడా చిన్న చిన్న examples తో అర్థమవుతుంటాయి. soap factory వుంది. ఇందులో manufacturing లో soap మొదట అంతా liquid. ఈ liquid ను కొన్ని కొన్ని మోల్డ్స్ పై ప్రవేశపెడతారు. మన పల్లెలలో బెల్లపు అచ్చులని పెడతారు. ఈ విధంగా లిక్విడ్ అంతా వేసి ఆరిన తరువాత తీసేస్తే బెల్లపు అచ్చుల మాదిరి వస్తుంది. ఆ విధముగా ఆ soap కు తగిన మోల్డ్స్ అంతా పెట్టి దానిలో యీ liquid పోస్తారు. ఇలా పోసిన తరువాత దీనికెంత వరకు గాలి కావాలో అంత వరకే వుపయోగపెట్టాలి. ఒక్కొక్క సమయంలో యీ combination ఏయే పదార్థములు ఏవిధంగా mix చేయాలి అనే దానిలో quality లో మార్పు కలిగితే పైనంతా మొట్టమొదట hard అయిపోతుంది. లోపల liquid వుంటుంది. ఇలాంటివి pack చేసి మార్కెట్ కి పోయిన తరువాత యీ వాతావరణము పురస్కరించుకొని లోపల యివన్నీ జారి అయిపోతాయి. ఈ soap value మార్కెట్ లో తగ్గిపోతుంది. కనుక యిక్కడ rules చక్కగా పాటించాలి. క్వాలిటీ సరైన రీతిలో మనం పెట్టినప్పుడు ఎలాంటి వాతావరణం లోనికి పోయినప్పటికిని దాని స్థితిలో మార్పు రాదు. కనుక దీనికి రూల్స్ మనం పాటించాలి. Market లో ఎలాంటి రూల్స్ Factory లో ఎలాంటి రూల్స్ వున్నాయి, మన workers ఎలా వుంటున్నారు, మన రా మెటీరియల్ యే స్థితిలో వుంది, యిదంతా కొంత వరకు environment యిదంతా మనం విచారణ చేయాలి.

ఈనాడు మన భారత దేశమునకు సంబంధించిన వ్యాపారాల మేనేజ్మెంటు జరగటంలేదు. కనుకనే nature of nation అనేదానిని మనం యీనాడు చక్కగా గుర్తించాలి. America ను పట్టుకొని ఆ rules మనం అనుసరిస్తున్నాం. nature అది nation అది: Indian nation American nature. కనుక nation కు nature కు తగిన సమన్వయం కుదరాలి. America ను follow చేసే business, రష్యాను follow చేసే business, బ్రిటన్ follow చేసే business యివన్నీ మూతబడిపోతున్నాయి. కనుకనే మన nation కు తగిన nature ను మనం develop చేసుకోవాలి. చిన్న ఉదాహరణము చూడండి. మీకు తెలుసు పాట్నా దగ్గర ఒక steel factory start చేశారు. బీహార్ లో steel factory పెట్టాలనుకుంటే అన్నీ చూడాలి. ఈ steel factory కి important బొగ్గు కావాలి. సామాన్యమైన బొగ్గు కాదిది. రాక్షస బొగ్గు అంటారు. ఇది చేకూర్చటం చాలా ప్రధానము. అది కొంత కాలం మాత్రమే చిక్కింది. తరువాత చిక్కలేదు. కనుకనే అక్కడ ఆ ఫ్యాక్టరీని మూసివేశారు. ఈ Raw material ఎక్కడ ఏ పరిస్థితిలో లభిస్తాయి అనేది మన nation కు తగినట్లుగా మనం nature విచారించాలి. మైసూర్ లో

కూడను ఖుద్రేము భిష్యంది. ఇక్కడ కూడా steel factory ప్రారంభించారు. అక్కడ కూడా యీ విధంగా Raw material shortage అయిపోయింది. దానిని కాంట్రాక్టు చేసేవారు రష్యన్స్. రష్యన్ వచ్చి యిండియాలో develop చేయటానికి పూనుకున్నాడు. రష్యన్ nature Indian nation. nation, nature యేమి పొత్తు కుదరలేదు. కనుక యీ business 3,4 సంవత్సరములలో ముగిసి పోతూ వచ్చింది. కారణమేమనగా యీ సప్త అక్షరముల సారము యోచించకుండా చేయటంచేత యీ విధంగా మధ్యలో ఆటంకాలు జరుగుతూ వచ్చాయి.

కనుక యీ seven principles మనం పాటిస్తూ రావాలి. యీ ఏడు సూత్రములను పరిపూర్ణంగా అర్థం చేసుకున్నవాడు ఒక ఫ్యాక్టరీ మేనేజరే కాదు యూనివర్సల్ మేనేజర్ అయిపోతాడు. ఇది ప్రాక్టికల్‌గా రావాలి. ఈనాడు మీరు చదివేది, బోధించేది కేవలం టెక్నికల్ లైన్ లో పోతూవుంటుంది. ప్రాక్టికల్ గా రావటానికి లేదు. ప్రాక్టికల్ లో తెచ్చుకున్నవాని బిజినెస్సు అన్నివిధాలా తిరిగి రాబోస్తుంది. కనుక దీనికంతటికి మూలాధారం యేమిటంటే మొదట విచారము. రెండవది ఆచారము. మూడవది అనుభూతి. ఈ మూడింటి యొక్క ఏకత్వము విద్యార్థులలో అభివృద్ధి కావాలి. దీనిని భగవద్గీతయందు జ్ఞాతుం, ద్రష్టుం, ప్రవేష్టుం అన్నారు. జ్ఞాతుం అనగా విచారణ చేయాలి. విచారణ చేసిన దానిని కళ్లతో చూడాలి. ద్రష్టుం చూడాలి. ప్రవేష్టుం దానిని నీలో చేర్చుకోవాలి. మన హాస్టల్ లో యెం చేశారనుకుంటే యీనాడు ఉత్తప్పం చేశారని విన్నాము. ఇది విన్నావు. ఎన్ని వేసుకున్నావు. 3,4 వేసుకున్నానని అనుకుంటావు. అది లప్పలో పెట్టుకొని చూచి ఆనందించావు. కానీ ఆకలి తీరలేదు. ఆ ఉత్తప్పం లోపల ప్రవేశించినప్పుడే నీకు ఆనందం కలుగుతుంది. అప్పుడే నీకు తగిన తృప్తి కలుగుతుంది. అదే విధముగా దివ్యత్వమనేది గ్రంధములలో వినటము చదవటము మాత్రమే కాదు. అది ప్రాక్టికల్ లోకి తెచ్చుకోవాలి. ఈ ప్రాక్టికల్ లోకి తెచ్చుకున్న దానిని ఇటువంటి లోపెట్టాలి. దానిలో నీవు యేకం కావాలి. అప్పుడే దీనియొక్క ఫలితం మీకు లభిస్తుంది.

ఐతే యీనాడు మానవుడు పంచకోశముల యొక్క స్వరూపంగా వున్నాడు. దీనిలో మొట్టమొదటిది అన్నమయ కోశము. అదే మనయొక్క దేహము. ఈ అన్నమయకోశముపైన చాలమంది ఎగుడు. దీనికి చేసే అలంకారాలు, పరిశుద్ధములు ఇంక దీనికే చేయటము. ఇది అవసరమే. దానినుండి ప్రాణమయం వరకు పోతున్నారు. ఈ ప్రాణమే లేకపోతే యీ దేహము మనకెందుకు? ప్రాణము వుంటేనే దేహమని రెండింటి యందు ప్రీతిని అభివృద్ధి పరచుకుంటున్నాడు. ఈ ప్రాణాన్ని నిలబెట్టుకొనేందుకు ప్రాపర్టీస్ అన్నివేస్తున్నాడు. ఏ కొంతమందో మాత్రం అన్నమయము వరకు పోయి, అన్నమయంనుండి ప్రాణమయం వరకు వచ్చి ప్రాణమయంనుండి మనో

మయంలోకి ప్రవేశిస్తున్నారు. మనోమయమంటే యేమిటి? మనసును మనం యేవిధంగా ప్రవేశపెట్టుకోవాలి. అంతవరకే యీ మానవుని యొక్క ప్రయాణం. విజ్ఞానమయము వరకు, ఆనందమయము వరకు ఎవరు ప్రయత్నించటం లేదు. కనుకనే శాశ్వతానందము మనకు లభించటం లేదు. ఈ విజ్ఞానమయం వరకు పోవాలి. విజ్ఞానమయమంటే science కాదు. ఆత్మ వికాశమే విజ్ఞానమయం. ఆత్మజ్ఞానమే విజ్ఞానము. ఆత్మగౌరవమే విజ్ఞానము. ఆత్మానందమే విజ్ఞానము. ఆత్మగౌరవము, ఆత్మజ్ఞానము ఆత్మానందము యీ మూడింటి యొక్క ఏకత్వమే నిజమైన విజ్ఞానము. ఇలాంటి విషయాన్ని ఎవరు విచారించటం లేదు.

కనుక మనము MBA లో ప్రవేశించాలంటే ఒక్కొక్క పదమునకు అర్థము ఆ పదమునందే వుంటున్నది. దీనిని ఒక పదార్థము అన్నారు. దీని పేరు మైక్ అన్నారు. మైక్ అనే పేరుకు యేమి అర్థము? ఈ రూపమే దానికి అర్థము. పదమునకు రూపమే అర్థము. టంబ్లరు అనే పదమునకు యీ రూపమే దాని కర్థము. కర్చీఫ్ అనే పదమునకు యీ రూపమే అర్థము. పదమునకు అర్థమే పదార్థము అన్నారు. పదార్థమనగా మెటీరియల్. దాని అర్థం ఆ పదంలోనే వుంది. మైండ్ అనే దానికి, మేన్ అనే దానికి ఆ పదములోనే అర్థము వుంది. మనుజ. మను అనగా సర్వధర్మములను నాయకుడైనవాడు, మానవ పితామహుడైనవాడు మను. ఆ మను ధర్మమే యీ భారత దేశములో అభివృద్ధిగాంచుతూ వచ్చింది. సమస్త కార్యములు కూడను ఆ ధర్మమును అనుసరించియే జరుగుతున్నాయి. అతని సంతతి వారు కనుకనే మను, జ అనగా పుట్టటం. కనుక మనుజులుగా మారిపోయారు. కనుక ప్రతి పదమునందు అది ఎక్కడనుండి వచ్చింది, ఏ అర్థముతో కూడివుంది, ఏ విధమైన రూపాన్ని ధరించి వుంది అని దానిని ఏదములో మనకు బోధిస్తూ వస్తున్నాయి.

కనుక manager అనే యీ ఏడు అక్షరములకు ఒక్కొక్క అక్షరమునకు వున్న విలువను మనము ప్రాక్టికల్ లో సరియైన పురుష ప్రయత్నముతో మనం సాధించినప్పుడు యింతకంటె యింక పుస్తకాలు మనం చదవనక్కరలేదు. కనుక మొట్టమొదట నేను మానవుడను, మానవునకు తగిన మనస్సు నాకుండాలి అనే విషయాన్ని గుర్తించాలి. M అంటే mind of man, A - Awareness of Atma, N - Nature of nation అన్ని of, of.. ఈ విధముగా దానియొక్క ఫలితముతో అవస్థ అనే విషయాన్ని మనం చక్కగా గుర్తించుకుంటే అంతా easy అయిపోతుంది. అందువల్లనే MBA మొట్టమొదట మనము Master కావాలి. ఈ యేడింటిని చక్కగా పరిచేస్తే అప్పుడే మనం master అవుతాము. ఈ ఏడు అక్షరముల అంతరార్థమును మనం గుర్తించుకోకుండా పోతే మనం slave అవుతాము. బానిసలవుతాము. కనుక మీరు యీ అక్షరాలలోని అంతరార్థమును చక్కగా గుర్తించుకోండి. తదుపరి

ఒక్కొక్క దానిని ఒక్కో విధముగా చక్కగా explain చేసి inspire చేస్తారు. మీకేవిధమైన doubts వుంటే తరువాత అడగండి. doubts నేను చక్కగా క్లియర్ చేస్తాను. ఈనాడు మీకు పూర్తికి ఒక out line గా చెప్పాను. Manager అంటే ఏమిటనేది సూక్ష్మంగా మీకు చెప్తూవచ్చాను. Manager అనేవాడు యేవిధంగా ఏవి letter లో ఎంతవరకు తాను ప్రవేశించాలి అనేది తరువాత చెప్తాను. Management అనేది కేవలము వుద్యోగం నిమిత్తమని గాని ధనార్జన నిమిత్తమని కాదు. మొట్టమొదట మన యొక్క తత్వాన్ని మనం అభివృద్ధిగావించుకోవాలి. నిజంగా చదువు చదువు అంటే కేవలం ధనార్జన నిమిత్తమై ఆచరించేది కాదు చదువు. గుణార్జన మనలో వుండే గుణములు పోషించుకోవాలి. గుణము లేక ఎంత చదువువుండి కూడను యేమి ప్రయోజనం లేదు.

చదువులన్నియు చదివి చాలా వివేకియై
మదిని తన్నెరుగడు మందమతుడు.

లోనెవరో తనకు తెలియదు మరి యేం చదువులు చదివాడో. పరుగెత్తి పరుగెత్తి పరుగెత్తి వచ్చాడు ఒక వ్యక్తి స్టేషనుకు పాపం. సార్! టికెట్టు ఇవ్వండి అన్నాడు. ఎక్కడికి అన్నాడు స్టేషన్ మాస్టరు. మా వూరికి మా వూరికి అన్నాడు. వూరి పేరు మరచిపోయాడు పాపం. మరి కొంత సేపు యోచించి యీ ట్రైన్ పోయే వూరికి అన్నాడు. ఈ ట్రైన్ ఎన్ని స్టేషన్లకో పోతుంది. ఈ నాడు మన education కూడా అలానే వుంది. MA pass చేస్తున్నాము. Mcom pass చేస్తున్నాము. MBA పాస్ చేస్తున్నాము. Phd చేస్తున్నాముగాని తన తత్వమేమిటో తనకు తెలియదు. కనుక మొట్టమొదటలు మూలాధారమైన తత్వాన్ని గుర్తించాలి. అప్పుడు బాహ్యమైన, లౌకికమైన విచారములు వదలనే మాత్రం బాధించవు.

లౌకికంగా, భౌతికంగా మానవ జాతి ఎంతయో వున్నత స్థితిని పొందింది. కాని నైతికంగా మాత్రం దినదినమునకు దిగజారిపోతున్నది. ఒక చిన్న ఉదాహరణము. పూర్వము పొలాలలో పంటలకి పిట్టలు చేరితే వాటిని చంపటానికి కొన్ని విధముల్లైన యంత్రములు స్థాపించేవారు ఇలాంటివి రెండు తాళ్లు పెట్టుకొని మధ్యలో ఒకరాయి పెట్టి కాని బాగా లాగితే రాయిపోయి పక్షిని కొట్టేది. దానికి వడిసెల అని పేరు పెట్టారు. సూటిగా పక్షికి తగిలి పక్షి క్రింద పడేది. దానిని మన యొక్క ఆధునికులు యెంతో దూషిస్తూ వచ్చారు. పక్షిని రాయి తీసుకొని వడిసెలతో వాడుకొంటున్నాడని అనేటువంటి వారు. క్రమక్రమేణా యీ ఆధునిక విద్యలు పెరుగుతూ వచ్చాయి. అంబులు ప్రారంభించారు. వీని తర్వాత తుపాకులొచ్చాయి. ఈ తుపాకులు పోయి యింకా చిన్నవి పిస్టలు వచ్చింది. ఇంకా కొంత కాలమైనాక బాంబులు బయలుదేరాయి. అటంబాంబులు హైడ్రోజను బాంబులు యిలాంటివి బయలుదేరాయి. కట్టకడపటికి న్యూక్లియర్

బాంబ్ వచ్చేసింది. ఒక రాయిని తీసుకొని పక్షిని కొడితేయింత దూషించే యీ ఆధునికులు నిరపరాధులైన వారిని ఒక బాంబు వేసి లక్షల కోట్లమందిని చంపుతున్నారు. ఇది ఫ్యాషనైపోయింది. వాళ్లు కేవలం మొరటు వాళ్లని అనుకున్నారు. వారిలో వుండిన విశాల భావంలో వెయ్యోవంతైనా యీనాటి ఆధునికులలో లేదు. ఏదో ఒక రాయి విసిరి ఒక పక్షిని కొట్టటం మొరటుతనమా లేక ఒక బాంబు వేసి నిరపరాధులందరిని చంపటం మొరటుతనమా? ఇది రాక్షసత్వము. అదే యీనాడు ఫ్యాషను అయిపోయింది. అదే విధంగా మోసాలు చేసి అన్యాయాలు చేసి, అక్రమాలు చేసి, అనాచారంలో ప్రవేశించి లక్షలు లక్షలు బిజినెస్‌లో సంపాదించటం యిది ఒక knack రా అంటారు. ఇదొక గొప్ప fashion. వీళ్లందరు యీనాడు లీడర్లుగా అవుతున్నారు. చూడండి వీరంతా టాప్ బిజినెస్ అని కిడ్నాపర్స్ అని వీరంతా లీడర్ల మాదిరి అయిపోయినారు. కాని యీ leaders real leaders కాదు. ఈ విధంగా నేను చెప్పినట్లుగా అన్యాయ అక్రమ, అనాచారములలో, అకృత్యాలలో వచ్చినవారు. Real leaders కావాలంటే యీ managers లో ఏడింటిని బాగా understand చేసుకోవాలి. ఈ ఏడు అక్షరముల యొక్క అంతరార్థమును అర్థం చేసుకుంటే Real leader. వీరందరు leaders కాదు pleaders. అవకాశవాదులు. ఆయా సమయాన్ని బట్టి వాదిస్తూ వుంటారు. మన విద్యార్థులు చక్కని leadersగా తయారు కావాలి. తాము అనుభవించి, తాము ఆచరించి, తాము విచారించి తమలో వాటిని పంచుకొని లోకానికంతా అభివృద్ధిగా గావించాలి. మన విద్యార్థులు ప్రస్తుతం ఎక్కడెక్కడికో apply చేస్తుంటారు. ఎన్ని apply చేసినా reply యేమాత్రము వుండదు. apply apply. ఒక దేశం బాగుపడాలి వ్యాపారం అభివృద్ధి కావాలనే లక్ష్యములో మన విద్యార్థులు ప్రవేశించాలి. అన్నింటికంటె ముఖ్యముగా మనము లక్ష్యంలో పెట్టుకోవలసింది యేమిటంటే nature of nature. మన దేశమునకు సంబంధించిన nature నిమనం develop చేసుకోవాలి. అప్పుడే దేశం సరైన రీతిలో అభివృద్ధి అవుతుంది. వేరే దేశములతో యిమిటేషన్ కాని, కాంపిటీషను గాని పెట్టుకోకూడదు. ఈనాడు మన వ్యాపారం అంతా యిమిటేషన్, కాంపిటీషన్. యిది ఎప్పటికీ మంచిది కాదు. యిమిటేషన్‌లో మెటీరియల్ వేల్యూ తగ్గిపోతుంది. అనగా దాని క్వాలిటీ. ఈరెండింటిని మనము అనుసరించకూడదు. విదేశీయులంతా డబ్బును సంపాదించుకునేందుకు ఎన్నో యుక్తులు, కుయుక్తులు ప్రవేశపెడుతుంటారు.

ఈ పెద్ద పెద్ద కార్లు వుంటున్నాయి. ఒక్క గంటలో యెన్నో వేలు తయారై పోతున్నాయి. Production అయ్యాక కారు కావాలంటే వారు లిమిట్ పెడుతున్నారు. ఈ కారుకు 2years మాత్రమే life అని అంటున్నారు. ఇది స్వార్థపరమైన ట్రిక్కు. ఎందుకనగా తమ కార్లు తిరిగి ఖర్చు కావాలంటే దానికంతా 2years మాత్రమే అని తగ్గించి మెటీరియల్ అంతా పెట్టి వుంటారు. రెండు సంవత్సరములయ్యేటప్పటికి ఆ కారు old అయిపోతుంది.

130078912

అప్పుడు ఇంకో కొత్త కారు కొనుక్కుంటారు వాళ్ళు. దానికి అనేక రకముల్తైన హద్దులు పెట్టి వుంటారు. కొన్ని ప్రాంతాలలో కొన్ని సమయాలలో మాత్రమే హారన్ వుపయోగించుకోవాలి. కొన్ని స్థానములలో మాత్రమే బ్రేకులు వత్తాలి. కారణమేమనగా రోడ్డుమీద గాడిదలు గాని, పందులుగాని, కుక్కలుగాని అడ్డము రావు. స్పీడ్‌గా పోతూ వుంటాయి రోడ్ల మీద. పోయే కార్లు ఒక రోడ్డు వచ్చే కార్లు ఒక రోడ్డు. హారన్ ఇవ్వటానికి యేమాత్రం chance లేదక్కడ. బ్రేకులు కూడా వేయనక్కరలేదు. ఆ కార్లు మన Indiaకు తెచ్చుకుంటే అడుగడుగుకీ బ్రేక్ వత్తాలి. అడుగడుగుకు హారన్ ఇవ్వాలి. హారన్ ఇచ్చినా బజారులో నడిచేవాడు బంపర్‌కి వచ్చి కొట్టుకుంటాడు. మన India వాతావరణము లోపల బయటదేశముల కార్లకు ఏదైనా సంబంధము వుందా చెప్పండి. కనుకనే మనదేశ వాతావరణమును బట్టి మనం పరిశ్రమలు ప్రారంభించాలి. బిజినెస్ అంటే కేవలం ఇచ్చి పుచ్చుకునే వ్యాపారం కాదు.

Life ఒక business. ఏదైనా ఒకదానిని త్యాగము చేయకుండా రెండవదానిని మనం పొందటానికి వుండదు. త్యాగం చేసినప్పుడే సద్గుణాములు మనలో ఆవిర్భవిస్తాయి. దురాచారములు దూరం చేసినప్పుడే సదాచారాలు మనలో develop అయిపోతాయి. ఒకదానిని త్యాగము చేయకుండా ఇంకొకదానిలో ప్రవేశించటానికి అవకాశంలేదు. ఒక షాపుకి వెళ్లాము. నీవు 5 రూపాయలు వాని చేతికిస్తే వాడు నీ ముఖముపై ఒక handkerchief కొట్టేస్తాడు. దానికీ మనకి యేమి సంబంధం లేదు ఇంక. వానికి ఇవ్వవలసింది మనం చెల్లించాము. వాడు మనకి ఇవ్వవలసింది ఇచ్చేశాడు. ఇంక cut off. ఇంకేమి సంబంధంలేదు. ఇది బాహ్యమైన వ్యాపారం. కాని నేను చెప్పిన యీ వ్యాపారం అలా కాదు. Heart to heart. Love to Love. కనుక ఏకత్వంలోనే అనేకత్వం వుంది. అనేకత్వంలోనే యేకత్వం వుంది. ఈ నిజతత్వాన్ని గుర్తించినప్పుడే మనము నిజమైన వ్యాపారులమవుతాము. వారి వారి సంబంధమును పురస్కరించుకొని వారు ఆ వ్యక్తిని ఆవిధంగా వుపయోగపెట్టుకుంటారు.

ఇంటిలో ఒక యజమాని వుంటాడు. కొడుకు వచ్చి నాన్నా అని పిలుస్తాడు. భార్య వచ్చి husband అంటుంది. తల్లి వచ్చి అబ్బాయి అని పిలుస్తుంది. grand son వచ్చి తాతా అని పిలుస్తాడు. వీరి relationship వేరు వేరుగా వుంది గాని వ్యక్తి ఒక్కడుగానే వున్నాడు. కనుక వ్యాపార రంగములో ఒక్కొక్క వస్తువుతో ఒక్కొక్క సంబంధము కలిగి వుంటున్నాము గాని మన ఆత్మతత్వం ఒక్కటే. కనుక మొట్టమొదట మనలో వుండవలసినది mankind. అది మనలో వుంటే యేదైనా సాధించవచ్చు. మానవతా విలువను మనం పెంచుకోవాలి. ఆ quality నే నిజమైన quality. మనలో animal quality రాకూడదు. animal mind రారాదు. కనుకనే మొట్టమొదట నేను man of mind అన్నాను. అది వుండినప్పుడే వ్యాపారంలో చక్కగా

130078913

అభివృద్ధిలోనికి రాగలడు. దేశము కూడా అభివృద్ధి గాంచగలదు. Business ప్రారంభములో కొంత loss వస్తుంది. కాని క్రమక్రమేణా దీని విలువ పెరుగుతుంది. ఈ విలువ పెరిగినప్పుడు మన విలువ కూడా అభివృద్ధి అవుతుంది.

కనుక మానవ విలువలు పెంచుకునే మార్గంలో ఈ విద్యను మనం ప్రవేశపెట్టాలి. మీరు చదివే చదువుకు, చేసే ఉద్యోగాలకు, నేను చెప్పే విషయాలకు ఏమీ సంబంధము వుండదు. ఇతే ఒక్కటి మీకు ఆ ఉద్యోగములో ఇది పనికి రాకపోయినప్పటికి హృదయంలో ఇది వుంటే కొంత ఏనాడైనా ఆచరణలో పెట్టడానికి అవకాశము వుంటుంది. ఈనాడు MBA pass అయిన పిల్లలంతా ఎక్కడెక్కడికో పోయి ఏమేమో పనులన్నీ చేస్తుంటారు పాపం. ఉద్యోగం చిక్కటంలేదు. కాని చదివిన చదువు చేసే పనులకు ఎట్టి సంబంధము లేదు. డిగ్రీ మాత్రం చేతిలో వుంటుంది. MBA అది ఒక qualification. ఇక్కడ మీరు ఎంతో శ్రద్ధగా చదువుతారు. కాని ఎక్కడైనా ఒక factoryకి పోతే పనివానితో మాట్లాడాలంటే మనకి అగౌరవం వుండదు. చిన్న మిషన్ దగ్గర ఒక worker వుంటాడు. వానికి ఆయొక్క మిషన్‌లో చాలా experience వుంటుంది. మిషన్‌లో experience వున్నవాని దగ్గరకు పోయి ఏంటి రాను ఇట్లా చేశావంటే. సార్! మీకేమి తెలుసు సార్. దీనిలో నాకు experience. మీకేమి తెలియదు అంటాడు. మీదంతా పుస్తకం నాలెడ్జి. వానిదంతా experience knowledge. Practical knowledge. కాబట్టి Practical knowledge దగ్గర మన Bookish knowledge అంతా fail అయిపోతుంది. ఒక్క హృదయమిచ్చిన చోట మాత్రమే నీవు చాలా humble గౌరవాన్ని పొందుతావు. హనుమంతుడు వుండేవాడు. ఈ హనుమంతుడు రాముని దగ్గరకు వచ్చినప్పుడు రామా అన్నప్పుడు చాలా దీనుడై వుండేవాడు. రావణుని చూచేటప్పటికి ధీరుడై నిల్చేవాడు. ఇక్కడ దీనత్వము అక్కడ ధీరత్వము వుంటే వ్యత్యాసము ఏమిటి? అక్కడ masterగా తీసుకున్నాడు. రావణుని servant గా భావించాడు. ఇక్కడే master కావటానికి ఏమిటి కారణం సత్యాన్వేషణ. సత్యమును నిలబెట్టే నిమిత్తమై తాను చేసిన త్యాగము. ప్రపంచమును అనుభవించే నిమిత్తమై తాను చేసిన duty రావణునిది. కనుక ఈ గుణముల లోపలే మన విలువ తరగటమో పెరగటమో జరుగుతుంది. కనుక మీరందరు ఈ విషయాలను హృదయంలో చక్కగా అభివృద్ధి పరచుకోండి.